# రెవెన్యూలో 97 పోస్టుల భర్తీ

## ఏపీపీఎస్సీ ద్వారా త్వరలో నోటిఫికేషన్

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర భూపరిపాలన ప్రధాన కమిషనరేట్ (సీసీఎల్‌ఏ)లో త్వరలో 97 పోస్టులను భర్తీ చేయనున్నారు. 37 జూనియర్ అసిస్టెంట్, 60 సీనియర్ అసిస్టెంట్ పోస్టుల భర్తీ కోసం సీసీఎల్‌ఏ చేసిన ప్రతిపాదనకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. త్వరలో పోస్టుల భర్తీ కోసం ఏపీపీఎస్సీకి అధికారులు ప్రతిపాదన పంపించనున్నారు. పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేస్తుందని రెవెన్యూ అధికారులు తెలిపారు.